క్లుప్తంగా

విప్‌ను కలిసిన విండో పాలకవర్గం



కోనరావుపేట: మండలకేంద్రంలోని సింగిల్ విండో పాలక వర్గం మంగళవారం విప్ ఆది శ్రీనివాస్‌ను కలిశారు. ప్రభుత్వం ఇటీవల పాలకవర్గాన్ని మరో ఆరునెలల పాటు పొడిగించింది. ఈ సందర్భంగా విప్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్లు కరెడ్ల రమేశ్‌రెడ్డి, రాజు, ఆనందం, కిషన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



ఎంపికైన యువకులు

సిరిసిల్లకల్చరల్: అండర్ 15 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా అకాడమీకి చెందిన ముగ్గురు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 18న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన పోటీల్లో అకాడమీ విద్యార్థులు కె. సంజయ్, నిఖిల్, పి.అజయ్ పాల్గొని ప్రతిభ చాటారు. మహారాష్ట్ర పుణేలో జాతీయస్థాయి పోటీలు జరగనున్నాయన్నారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా యువజన, క్రీడల అధికారి అజ్మీర రాందాస్, అకాడమీ కోచ్ గుర్రం సంపత్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమనేని కుమార్ తదితరులు అభినందించారు.

కుంకుమార్చన

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్ర ఆలయంలో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా ఆలయ పూజారులు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పురోహితులు మూగు నాగరాజు శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శబరిమలకు పాదయాత్ర

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం నుంచి శబరిమలకు మాలధారులు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. అయ్యప్ప భక్తులు ధ్యాగం నారాయణ, ఏర్పుల రాజు మాల ధరించారు. ముస్తాబాద్‌కు చెందిన రాజుగురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్రలో కలిసి వీరు శబరమలకు చేరుకుంటారు. సుమారు మూడు నెలలపాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని రాజు గురుస్వామి తెలిపారు.

అడ్వకేట్లకు హెల్త్‌కార్డుల పంపిణీ

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్‌లోని అడ్వకేట్లకు హెల్త్‌కార్డులను మంగళవారం స్టేట్ అడ్వకేట్ ట్రస్టు సలహామండలి సభ్యులు పీవీ రాజ్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, సీనియర్ కోర్ట్ ఏజీపి బొడ్డు ప్రశాంత్‌కుమార్, కోశాధికారి బొజ్జ మహేందర్, సీనియర్ న్యాయవాది మాదాసు దేవయ్య, పాత్తూరి జనర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



బోయినపల్లి: సీపీఎస్ రద్దుకు ఉద్యమం తీవ్రతరం చేయనున్నట్లు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆనందరావు, ప్రసాద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘునాథ్, నాయకులు అనిల్‌రావు, శ్రీనివాస్, వెంకటరమణ, మధుకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



ఇల్లంతకుంట: కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలకేంద్రంలో పలు గ్రామాల కార్యకర్తలతో మంగళవారం ఆయన మాట్లాడారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని అండగా బీఆర్‌ఎస్ పార్టీ ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎండీ సాదుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూచిక బోర్డులు ఏవి?

సిరిసిల్ల అర్బన్ : ఐదు రహదారులను కలుపుతూ ఏర్పాటు చేసిన రగుడు, కలెక్టరేట్ చౌరస్తా చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ రహదారులు మాత్రం చిన్నవిగా ఉన్నాయి. చౌరస్తా వద్ద దారి (దిశ)ను చూపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో హైదరాబాద్, కామారెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. ప్రధానంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి హైదరాబాద్, కామారెడ్డి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఎటువైపు వెళ్లాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. దారి చూపే సూచికలు లేకపోవడంతో రాత్రివేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొందరు వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చి హైదరాబాద్, కామారెడ్డి వెళ్లాలంటే సూచికలు లేకపోవడంతో ఎటు వైపు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. చౌరస్తా వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సూచికబోర్డులతోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి



ముస్తాబాద్‌లో టీఎల్‌ఎం మేళాను ప్రారంభిస్తున్న తహసీల్దార్ సురేశ్



ఎల్లారెడ్డిపేట : మేళాను ప్రారంభిస్తున్న ఎంఈవో కృష్ణహరి

ముస్తాబాద్: విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింపచేసే కార్యక్రమాలను చేపట్టాలని తహసీల్దార్ సురేశ్ అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల టీచర్స్ లర్నింగ్ మెథడ్ (టీఎల్‌ఎం)ను ప్రారంభించారు. 32 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎమ్‌ను ప్రశంసించారు. ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై గణేశ్, ఎంఈవో రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: టీఎల్‌ఎం (బోధనోపకరణాల)లతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని ఎంఈవో కృష్ణహరి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడం, సులభంగా అర్థమయ్యేలా బోధించడం, అభ్యసన సామర్థ్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం టీఎల్‌ఎంలను ఉపయోగించాలని సూచించినట్లు తెలిపారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం, వైస్‌చైర్మన్ రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మనోహరచారి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలని సెక్టోరియల్ అధికారి శైలజ అన్నారు. ధర్మారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం మేళాను మండల విద్యాధికారి మురళీనాయక్‌తో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మేళాను మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తిలకించారు. బోధనోపకరణాలను తయారు చేసిన పదిమంది ఉపాధ్యాయులను జిల్లాస్థాయికి పంపించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజేశం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయులు టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. తహసీల్దార్ ఎంఏ ఫారూఖ్ మేళాను పరిశీలించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రేమలత, పావని, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘పాతూరి’కి తెలుగు విశ్వవిద్యాలయం ‘కీర్తి’



మహేందర్‌రెడ్డి

సిరిసిల్లఎడ్యుకేషన్: సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న పాతూరి మహేందర్‌రెడ్డికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ ఉపాధ్యాయ కీర్తి పురస్కారం వరించింది. 1996లో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన మహేందర్‌రెడ్డి తాను పనిచేసిన పాఠశాలల అభివృద్ధిలో, ఉత్తమ ఫలితాల సాధనలో, మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషిచేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలకు 2020లో గ్లోబల్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఇప్పటివరకు 1791 ప్రశంసాపత్రాలు, 20 అవార్డులు అందుకున్నారు. సొంత ఖర్చుతో విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించే ఉపాధ్యాయునిగా జిల్లాల్లో గుర్తింపు ఉంది. కీర్తి పురస్కారాన్ని త్వరలో హైదరాబాద్‌లో అందుకోనున్నారు. పురస్కారం రావడంపై జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు తోటి ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలి



అల్మాస్‌పూర్‌లో సైకిళ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మోదీ కానుకగా విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్లను సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా చదువుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి కోరారు. మండలంలోని అల్మాస్‌పూర్, దుమాలలోని పదో తరగతి విద్యార్థులకు మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, హెచ్‌ఎంలు కుమారస్వామి, కన్నం గంగయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేశ్, నందినరేశ్, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• నియామకం



కాసుగంటి రాజురావు

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్లకు చెందిన కాసుగంటి రాజురావు బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాజురావు మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించి కేంద్ర హోంశాఖ మంత్రి బండిసంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

• కాంగ్రెస్‌లో చేరిక

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు.

• రెండు విద్యుత్ మోటార్లు స్వాధీనం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గిద్దె చెరువులో అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను మండల అధికారులు మంగళవారం సీజ్‌చేశారు. గిద్దెచెరువులోంచి ఇద్దరు రైతులు విద్యుత్ మోటార్లు బిగించి వారి పొలాలకు అక్రమంగా నీటిని తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్, రెవెన్యూ, సెస్ అధికారులు మంగళవారం దాడిచేసి రెండు విద్యుత్ మోటార్లను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ ఆఫీస్‌కు తరలించారు. ఆర్ఐ శ్రావణ్, ఇరిగేషన్ ఏఈ సద్ది భాస్కర్‌రెడ్డి, సెస్ ఏఈ పృథ్వీధర్ ఉన్నారు.

• పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

వేములవాడఅర్బన్: చీర్లవంచకు చెందిన కడమంచ శ్రీనివాస్ ఇంటికి రెండు విద్యుత్ మీటర్లు ఉన్నాయి. పెండింగ్ బిల్లు రూ.41,558 ఉండటంతో చెల్లించడం లేదని మంగళవారం సెస్ సిబ్బంది విద్యుత్ కనెక్షన్ తొలగించారు. దీంతో శ్రీనివాస్ సెస్ సిబ్బందికి ఫోన్‌చేసి దుర్భషలాడుతూ బెదిరించాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని వేములవాడ అర్బన్ సెస్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

• సన్మానం

తంగళ్లపల్లి: ఎంపీడీవో లక్ష్మీనారాయణను మంగళవారం తంగళ్లపల్లి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, పద్మనగర్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మోర శ్రీకాంత్ సన్మానించారు. పంద్రాగస్టు రోజున ఉత్తమ ఎంపీడీవోగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడంపై హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్143 మండల అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

• మహిళకు తీవ్రగాయాలు

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్దిలో బైక్ అదుపుతప్పి కురుమవాడకు చెందిన బైతి లక్ష్మికి గాయపడింది. కురుమవాడ నుంచి ప్రధాన రహదారికి వచ్చే రోడ్డుపూర్తిగా గుంతలమయంగా మారింది. బైక్‌పై ముస్తాబాద్‌కు వెళ్తుండగా బైతి మల్లేశం, ఆయన భార్య, మనుమరాలు కిందపడిపోయారు. లక్ష్మి కాలుకు తీవ్రగాయం కాగా చికిత్స నిమిత్తం ఆమెను మండలకేంద్రంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ఎగువ ‘మానేటి’కి కాంగ్రెస్ నాయకుల పూజలు



నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు వద్ద పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: మండలంలోని నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు వద్ద కాంగ్రెస్ నాయకులు మంగళవారం పూజలు చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి మత్తడిపోయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు షేక్ గౌస్, కొమిరిశెట్టి తిరుపతి, రవీందర్, రాంరెడ్డి, బండారు బాల్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహావిష్కరణకు రండి



మంత్రి పొన్నంను ఆహ్వానిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల గౌడ సంఘం నాయకులు ఆహ్వానించారు,. కరీంనగర్‌లో మంగళవారం ఆయనను కలిశారు. ఈనెల 26న విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్‌ఫిరోజ్‌పాషా, గౌడ సంఘం నాయకులు అబ్బసాని శంకర్‌గౌడ్, బైరగోని నందూగౌడ్, వెంగళ వెంకన్న, తీగల రవీందర్‌గౌడ్, ముష్నం అంజయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకర గుంత పూడ్చాలి

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని మానేరు కెనాల్‌పై ప్రమాదకరంగా తీసిన గుంతను వెంటనే పూడ్చివేయాలని ఎస్సీకాలనీ నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు. దళిత నాయకులు మీస శంకర్, దేవరాములు మాట్లాడుతూ మూడునెలల క్రితం కాంగ్రెస్ నాయకులు కెనాల్‌పై సీసీరోడ్డును నిర్మించారన్నారు. కొంత భాగాన్ని వదిలి రెండువైపులా సీసీరోడ్డును పూర్తిచేశారన్నారు. సీసీరోడ్డు మధ్య ఉన్న మట్టిని పూర్తిగా తొలగించి గుంతను ఏర్పాటు చేశారన్నారు. దీంతో ఇరువైపులా నుంచి వచ్చే వాహనదారులు గుంతలో పడుతున్నారన్నారు. జేసీబీతో తీసిన గుంతలు ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రాణ నష్టం జరగకముందే సీసీ పనులు పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదన్నారు. రాజలింగం తదితరులున్నారు.

రేషన్‌కార్డులు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఓబులాపూర్‌లో రేషన్‌కార్డు మంజూరుపత్రాలు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఓబులాపూర్‌లో రేషన్‌కార్డు మంజూరు పత్రాలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు చిలువేరి ఎల్లయ్య, పోచంపల్లి రమేశ్, పంచాయతీ కార్యదర్శి రఘువీరా రెడ్డి, నాయకులు గుగ్గిళ్ల సత్యనారాయణ, ఎల్లయ్య, కొక్కిరాల సూర్యా రావు, కొత్త రవీందర్, అలువాల లక్ష్మణ్, రేషన్ డీలర్ సరళ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కోనరావుపేట: సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత గురించి ప్రతీ ఒక్కరూ అవగాహన ఉండాలని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి అన్నారు.మండలంలోని కొండాపూర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, సైబర్ మోసాలు, శాంతి భద్రత అంశాలపై వివరించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు. గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కొరత కేంద్రం నిర్వాకమే..



సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న మల్లేశం

సిరిసిల్లటౌన్: కేంద్ర ప్రభుత్వ నిర్వాకంతోనే రాష్ట్రంలో యూరియా కొరతకు కారణమని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామనపెల్లి మల్లేశం, సోమ నాగరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు సరిపోయే యూరియా కోటాను కేంద్ర ప్రభుత్వం పంపకపోవడం మూలంగానే రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పార్టీకి చెడ్డ పేరు తెచ్చేలా కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను వెంటనే అందించాలని లేకుంటే పెద్దెత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: యూరియా కొరతకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు గోస పడుతున్నా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి పట్టడం లేదన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు పడిగెల రవీందర్ గుప్తా, బండారి బాల్‌రెడ్డి, డైరెక్టర్లు మెండె శ్రీనివాస్, శెట్టిపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వాకంతోనే యూరియా కొరత ఉందని, దాన్ని సాకుగా చూపుతూ బీఆర్‌ఎస్ రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. సిరిసిల్ల ఏఎంసీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పరుశురాం, ఆరెపల్లి బాలు, తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగాల భూపతి, శ్రీనివాస్, మల్లేశం యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. మండలానికి 372 టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని, 900 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సింది ఉందన్నారు. ఏఎంసీ డైరెక్టర్లు దేవయ్య, నర్సింగం, చంద్రమౌళి, యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు



చందుర్తి : డీజే నిర్వాహకులతో మాట్లాడుతున్న పోలీసులు

చందుర్తి: డీజే నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన డీజే నిర్వాహకులకు చందుర్తి సర్కిల్ కార్యాలయంలో ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, అనుమతి లేకుండా డీజేలు పెడితే సీజ్ చేసి, నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామన్నారు. నర్సింగపూర్ గ్రామానికి చెందిన ఇల్లంతకుంట శివ, నియగిరి సందీప్‌ను, ఆశిరెడ్డిపల్లెకు చెందిన నేతి రాకేశ్, దర్శనాల సంతోష్, చందుర్తికి చెందిన కైర శశికుమార్, మూడపల్లికి చెందిన నీరటి రోహిత్, జోగాపూర్‌కు చెందిన తక్కల్ల నిఖిల్, సనుగులకు చెందిన ఎండీ ఇబ్రహీంల తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేశ్ పేర్కొన్నారు.

గంభీరావుపేట: ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలంలోని డీజె సౌండ్ బాక్స్ యజమానులు, గతేడాదిలో వివాదాస్పదంగా ప్రవర్తించిన వ్యక్తులకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. గణేశ్ నవరాత్రోత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ఎల్లారెడ్డిపేట: గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా మండపాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఠాణాలో ఎస్సై రాహుల్‌రెడ్డితో కలిసి మండలంలోని డీజే నిర్వాహకులతో సమావేశమయ్యారు.



కుంకుమపూజ

వేములవాడ: లోక కల్యాణార్థం మంగళవారం రాజన్న ఆలయ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథి, వక్తగా గుమ్మల సత్యం, శోభారాణి హాజరై మాట్లాడారు. సుమారు 750 మంది మహిళలు కుంకుమపూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణన్‌రెడ్డి, స్వరూపరాణి తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవం



సిరిసిల్ల టౌన్: వేడుకల్లో ఫొటో, వీడియోగ్రాఫర్స్



వేములవాడ : ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

సిరిసిల్లటౌన్/వేములవాడ/వేములవాడరూరల్/ఇల్లంతకుంట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట: జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వాగత్ కలర్ ల్యాబ్ ముందు స్మైల్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అధ్యక్షుడు సబ్బని ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి లక్కం శేఖర్, కోశాధికారి సాప సుధాకర్, జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కోశాధికారి సురేశ్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు బోడ రవి, బాలకృష్ణ,శ్రీకాంత్, బాబు, భరత్, కృష్ణ, విజయ్, సందీప్, దేవేందర్ తదితరరలు పాల్గొన్నారు. వేములవాడ పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మ్యాన భూమయ్యను మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వేములవాడ రూరల్, ఇల్లంతకుంట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలకేంద్రాల్లో ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు.

సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి: బీడీ కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయశీల పేర్కొన్నారు. కొదురుపాక రైతువేదికలో మంగళవారం లేబర్ అధికారి నజీర్ అహ్మద్‌తో కలిసి బీడీ కార్మికులు, టేకేదార్‌లకు అవగాహన కల్పించారు. ఎంపీవో శ్రీధర్, ఎంఈవో శ్రావణ్‌కుమార్, లేబర్ అధికారి నజీర్ అహ్మద్, కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ సిబ్బంది ఉన్నారు.

వేములవాడరూరల్: మర్రిపల్లి రైతువేదికలో మండల పరిధిలోని బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ మంజూరుపై అవగాహన కల్పించారు. జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి నజీర్ అహ్మద్, ఎంపీడీవో శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, చాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

మేధో సంపత్తి హక్కులపై అవగాహన

గంభీరావుపేట : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కేరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్ యుగంలో ఐపీఆర్, ఆవిష్కరణలు, సవాళ్లు, వ్యూహాత్మక మార్గాలు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ శ్రవణ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.